ఇంటింటా సంక్షేమ కాంతులు

● గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమంతో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు చక్కటి పరిష్కారం లభిస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. యర్రవరం గ్రామ సచివాలయం పరిధిలోని పెద యాయలపేట, చిల్లపేట యర్రవరంలో శనివారం గడపగడపకు - మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్ల పాలనలో కలిగిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువలు, సీసీ రోడ్లు వేయాలని, విద్యుత్ లైన్లు మార్చాలని స్థానికులు విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలందరికి సంపూర్ణంగా సంక్షేమ పథకాలు అందించి ఇంటింటా సంక్షేమ కాంతులు వెలిగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయిపురెడ్డి భుజంగరావు, మండల నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, గొర్లె అప్పలనర్సునాయుడు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు చిల్ల వర్షిణి రెడ్డి, పిల్ల ఆనందపాత్రుడు, మహిళా మండలి అధ్యక్షురాలు గురాన మానస, యర్రవరం సర్పంచ్ బోనెల అప్పయ్యమ్మ, ఎంపీటీసీ చిన్న చంద్రశేఖర్, గ్రామ నాయకులు చిల్ల శంకర్ రెడ్డి, కంబవు చిన్నయ్య, చిల్ల తాతరావు, జగ్గారావు, రామిరెడ్డి, రాము, రాఘవ, రామునాయుడు, బోనెల రామకృష్ణ, గోపి, యాగాటి శంకరరావు, ఆదినారాయణ, సత్యం, యాగాటి కాశి, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వృద్ధుడికి సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

మనో విజ్ఞాన కేంద్రం పరిశీలన


కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం పాతబస్టాండ్: నగరంలోని బెహరా మనోవిజ్ఞాన కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా శనివారం సందర్శించారు. పిల్లలకు అందుతున్న వసతి, భోజన సౌకర్యాలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విభిన్న ప్రతిభావంతుకు న్యాయ సహాయం కావాల్సి వస్తే నిర్వాహకులు న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని, ఉచితంగా న్యాయవాదిని నియమిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు శేఖర్, శ్యామల, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు, న్యాయవాది ఇందిరాప్రసాద్ పాల్గొన్నారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నారాయణ తిరుమలలోని వేంకటేశ్వరుని ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర శతనామాలతో పూజలు, ప్రత్యేక దర్శనాలు, ఉచిత దర్శనాల భక్తులతో ఆలయం రద్దీగా మారింది. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో లక్ష తులసి దళార్చనలు, భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేయించి పూజలు చేశారు. వేంకటరామానుజ సేవాదళం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు.


స్వామికి హారతి ఇస్తున్న అర్చకులు

క్లుప్తంగా

ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి

లావేరు: ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలని తాళ్లవలస పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు అన్నారు. తాళ్లవలసలో శనివారం ఇంటి పన్ను వసూలుపై మెగా డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను సకాలంలో చెల్లిస్తే పంచాయతీకి నిధులు సమకూరి అభివృద్ధి పనులు చేయడానికి వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు పాల్గొన్నారు.

బొంతలకోడూరులో పశువైద్య శిబిరం


పశువులకు వైద్యసేవలు అందిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో శనివారం పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్తంగా పశువైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో 41 పాడి ఆవులకు గర్భకోశ చికిత్సలు చేసి మందులు అందజేశారు. రైతులకు ఉచితంగా మినరల్ మిక్సర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రస్తుత సీజన్‌లో పశువులకు వచ్చే వ్యాధులు, నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ మాడుగుల జగదీశ్వరరావు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు


ఎంపికైన విద్యార్థులతో కళాశాల బోధన సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని వేంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం హ్యుండయ్ మోటార్స్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. సివిల్, ట్రిపుల్‌ఈ, మెకానికల్ ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ డిప్లమా నుంచి 54 మంది హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌ఈవీ రమణమూర్తి నాయుడు, ప్లేస్‌మెంట్ అధికారి అప్పారావు పర్యవేక్షించారు. కంపెనీ హెచ్‌ఆర్ సుధాకర్ ఆధ్వర్యంలోని బృందం ఎంపికలు నిర్వహించింది. ఇంజినీరింగ్, డిప్లమా పూర్తయ్యాక విద్యార్థులు కంపెనీల్లో చేరాల్సి ఉంటుంది.

ఎమ్మెల్యే పరామర్శ

రణస్థలం: మండలంలోని పతివాడపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు లంక బాబాజీనాయుడు భార్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్లె శ్రీనివాసరావు, లుకలాపు అనిల్, కలిశెట్టి గణపతి, మంత్రి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

కషాయంతో పురుగుల నివారణ


కషాయం తయారు చేస్తున్న సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: అగ్నిఅస్త్రం కషాయంతో పంటల్లో పురుగులను నివారించవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పేర్కొన్నారు. నైరా గ్రామంలోని ఆర్‌బీకే వద్ద మొక్కజొన్న పంటలో వినియోగించే అగ్నిఅస్త్రం కషాయం తయారీపై శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కషాయాన్ని పంటపై పిచికారీ చేస్తే గొంగళిపురుగులు, కాండం తొలుచు పురుగుల బెడద తప్పుతుందన్నారు.

గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ యోగీశ్వరి

శ్రీకాకుళం అర్బన్: గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై బాలికలు అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ గూనపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ యోగీశ్వరి అన్నారు. బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నగరంలోని కంపోస్ట్‌కాలనీలో మెర్జింగ్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమన్నారు. అనంతరం బాలికా విద్యపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తత అవసరం

ఎచ్చెర్ల క్యాంపస్: రబీ వరిసాగులో తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ అన్నారు. ధర్మవరం రైతు భరోసా కేంద్రం పరిధిలో రామజోగిపేటలో శనివారం రబీ వరి నాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన డాక్టర్ వైఎస్సార్ పొలంబడిలో జేడీ మాట్లాడుతూ మెరుగైన వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తే కాండం తొలుచు పీక పురుగు, అగ్గి తెగులు నియంత్రించవచ్చన్నారు. ముందుగానే నారును శుద్ధి చేయాలన్నారు. పొలాల్లో ఉత్తర, దక్షిణ దిక్కుల్లో కాలిబాటలు ఉంచాలని సూచించారు. వీటి వల్ల గాలి, వెలుతురు వరి దుబ్బుకు తగిలి తెగుళ్ల సోకే శాతం తగ్గుతుందన్నారు. నాట్లు పూర్తిచేసిన 15 రోజుల తర్వాత పొటాస్, యూరియా మిశ్రమాన్ని ఎకరాకు బస్తా చొప్పున ఎరువుగా వేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఏడీఏ భవానీశంకర్, ఏడీ బగ్గు రజని, ఏఓ వై.సురేష్ పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న జేడీ శ్రీధర్, అధికారులు

చిల్డ్రన్ క్లబ్‌తో విజ్ఞానం

లావేరు: చిల్డ్రన్ క్లబ్‌ను సద్వినియోగం చేసుకోవాలని మురపాక శాఖాగ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. మురపాక గ్రంథాలయంలో శనివారం చిల్డ్రన్స్ క్లబ్ ఏర్పాటు చేశారు. జాతీయ నాయకుల పుస్తకాలు, బాలసాహిత్యం, చందమామ, రామాయణంతో పాటు పలు కథల పుస్తకాలను చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో ప్రతి నెలా 3వ శనివారం చిల్డ్రన్ క్లబ్ నిర్వహిస్తామని, దీని ద్వారా విద్యార్థులకు విజ్ఞానం, వినోదం లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు పి.షణ్ముఖరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం మంచి అలవాటు..

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రంథాలయంలో శనివారం చిల్డ్రన్ క్లబ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ జి.నీలమ్మ పాల్గొన్నారు.

విజ్ఞానం పెంపునకు దోహదం..

ఎచ్చెర్ల: ధర్మవరం శాఖా గ్రంథాలయంలో శనివారం చిల్డ్రన్ క్లబ్ ఏర్పాటు చేశారు. నీతికథలు, మహనీయులు చరిత్రలు, బాల సాహిత్యం వంటివి చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు బి.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు హరికృష్ణ, రఘునాథరావు, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.


లావేరు: మురపాక గ్రంథాలయంలో చిల్డ్రన్ క్లబ్


ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రంథాలయంలో చిల్డ్రన్ క్లబ్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం


ఎచ్చెర్ల: ధర్మవరం లైబ్రరీలో కథలు చదువుతున్న విద్యార్థులు

మొబైల్ ఆధార్ కేంద్రాలను వినియోగించుకోవాలి


తాళ్లవలసలో ఆధార్ అప్‌డేషన్ చేస్తున్న డిజిటల్ అసిస్టెంట్

లావేరు: సచివాలయాల్లో ఏర్పాటు చేస్తున్న మొబైల్ ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి, ఎంపీడీఓ కె.సురేష్ కుమార్ కోరారు. తాళ్లవలస, లావేరు-2, తామాడ, మురపాక-2, గోవిందపురం సచివాలయాల్లో శనివారం మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల చెంతకే ఆధార్ సేవలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సచివాలయాల్లో మొబైల్ ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ఈ నెల 23, 24న గురుగుబిల్లి, బెజ్జిపురం, తాళ్లవలస, అదపాక, కొత్తకుంకాం సచివాలయాల్లో మొబైల్ ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, కె.వి.ప్రసాద్, బి.శ్రీనివాసరావు, ఎం.రమణ, కె.రామకృష్ణ, సుజాత, సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు పద్మ, రేవంత్, లక్ష్మీకాంత్, రామకృష్ణ, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేర నిర్ధారణలో స్థల పరిశీలన కీలకం

శ్రీకాకుళం పాతబస్టాండ్: నేర నిర్ధారణలో స్థల పరిశీలన కీలకమని జిల్లా జడ్జి కోర్టు ఇన్‌చార్జి పీపీ, ఎస్సీ ఎస్టీ కోర్టు పీపీ మెట్ట మల్లేశ్వరరావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని ప్రాసిక్యూషన్ కార్యాలయంలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరస్థలాన్ని పీపీలు పరిశీలన చేస్తే కోర్టు విచారణలో ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇందుకు పోలీసుల సహకారం అవసరమన్నారు. సమావేశంలో కుటుంబ న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ తంగి శివ ప్రసాదరావు, కొమరపు ఆఫీస్‌నాయుడు, పైడి వెంకటరమణ, సీహెచ్ శ్రీకాంత్, సబ్ కోర్టుల మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కె.ఉషారాణి, ఉష సింగ్ పాల్గొన్నారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ చేసిన హోమ్‌గార్డు బాడాన వేణుగోపాలరావును సన్మానించారు.


రిటైర్డ్ హోంగార్డును సన్మానిస్తున్న దృశ్యం

వివేకచూడామణి త్రిగుణాత్మకం

శ్రీకాకుళం కల్చరల్: త్రిగుణాత్మక విధానాలను ఆదిశంకరాచార్యులు వివేకచూడామణిలో చక్కగా వివరించారని వక్త నిష్టల నర్సింహమూర్తి అన్నారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో వివేకచూడామణి గ్రంథంపై శనివారం ప్రవచనాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవరణ, నిక్షేపశక్తులే అమ్మవారని చెప్పారు. రజోగుణం, తమోగుణాల లక్షణాలను వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎం.మోహనరావు, ఎస్.నారాయణమూర్తి, జి.నరసింహమూర్తి, విశ్వేశ్వరరావు, బాబూరావు, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.


వక్తను సత్కరిస్తున్న నిర్వాహకులు

పిల్లలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించండి

● బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్ర కమిషన్ సభ్యుడు సీతారాం

అరసవల్లి: ఈ నెల 28న రథసప్తమి ఉత్సవానికి వేలాది మంది చిన్నారులు, పిల్లలు స్వామి వారి దర్శనానికి రానున్నారని, వారి కోసం ప్రత్యేక సౌకర్యాలతో దర్శనాలకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ గొండు సీతారాం ఆదేశించారు. అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆలయ అధికారులు, జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా కార్మిక శాఖ, ఐసిడిఎస్ అధికారులతో శనివారం ఉదయం ఆయన సమీక్షించారు. రథసప్తమి నాడు ఎక్కడా పిల్లల హక్కులకు భంగం వాటిల్లకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా వైద్యారోగ్య శాఖ తరపున పీడియాట్రిక్ వైద్యులను నియమించాలని, అలాగే ప్రత్యేకంగా నాలుగు చోట్ల వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మేరకు మందులను సరఫరా చేయాలన్నారు. అలాగే పిల్లలకు పాలిచ్చేందుకు వీలుగా ప్రత్యేక గదులను క్యూలైన్ల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలు భిక్షాటన చేస్తూ కనిపించకూడదని తెలిపారు. అరసవల్లి ఆలయం తరపున చిన్నారులకు, పిల్లలకు వేడి పాలను క్యూల వద్ద అందజేయాలని సూచించారు. అరసవల్లి ఈఓ వి.హరిసూర్యప్రకాష్ మాట్లాడుతూ చిన్నారులకు, దివ్యాంగులకు అరసవల్లి మిల్లు కూడలి నుంచి ప్రత్యేక వాహనాల ద్వారా ప్రత్యేక దర్శన మార్గాల వరకు తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ఉంకిలి శ్రీలక్ష్మి, సభ్యులు రమణమూర్తి, గన్నెప్పడు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ అనూరాధ, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్‌డీఎస్ ప్రసాదరావు, ఐసీడీఎస్ పీడీ అనంతకుమారి, సీడీపీఓ ఝాన్సీ, సీఆర్పీఎఫ్ కన్వీనర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గొండు సీతారాం ఆదిత్యుడిని దర్శించుకున్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న కమిషన్ సభ్యుడు సీతారాం

రబీ సాగునీరు విడుదల

● ఫలించిన మంత్రి ధర్మాన చొరవ

శ్రీకాకుళం రూరల్: రబీ సాగుకు సంబంధించి నీరందక అవస్థలు పడుతున్న గార, శ్రీకాకుళం మండలాల రైతుల సమస్యను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పరిష్కరించారు. ఇటీవల రెండు మండలాల రైతులు ధర్మాన క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి సమస్య వివరించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. దీంతో నారాయణపురం ఎడమ కాలువ ద్వారా రబీకి నీరందించనున్నట్లు క్యాంపు కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదలైంది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం పరిధిలో ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ ఉద్యోగాల పరీక్షలకు సంబంధించి ఆయా కేంద్రాల వద్ద ఉదయం 10 మధ్యాహ్నం ఒంటి గంట వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని మండల మెజిస్ట్రేట్, శ్రీకాకుళం తహశీల్దార్ ఎస్.వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

డైరెక్టర్ల పదవీకాలం పెంపుపై హర్షం

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీశయన కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఉన్న తోటపాలెం మాజీ సర్పంచ్ కళ్లేపల్లి తిరుపతిరావు మరో రెండేళ్లు పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు వెనకబడిన తరగతులు సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మరోసారి తనకు అవకాశం కల్పించినందుకు స్థానిక ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జి.సిగడాం: రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవీకాలం పొడిగింపుపై సంతవురిటి గ్రామానికి చెందిన వాండ్రంగి అరుణకుమారి శనివారం హర్షం వ్యక్తం చేశారు.

సంజయ్‌కు ఘన నివాళి


సంజయ్ మేష్రం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దళిత, బహుజన సంఘ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మహారాష్ట్రలో నాగపూర్‌కి చెందిన ప్రముఖ అంబేద్కర్ వాది, బౌద్ధ ఉపాసకులు, నాగపూర్‌లోని దీక్ష భూమిని దర్శించుకోవడానికి దేశ నలుమూలల నుంచి వచ్చిన బహుజనులకు తన స్వగృహంలో అతిథ్యం ఇచ్చిన గొప్ప వ్యక్తి సంజయ్ మేష్రం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం బాధాకరమని దళిత, బహుజన సంఘ నాయకులు అన్నారు. ఇలిసిపురం అంబేడ్కర్ విజ్ఞాన మందిరంలో శనివారం సంజయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ నాయకులు అప్పారావు, రామ్ గోపాల్, డి.రామప్పడు, శ్రీను, వేణు, నాగరాజు, సోమేష్, గరికవాడు, రాజారావు, గురుమూర్తి, కృష్ణారావు, కృష్ణారావు, ప్రభాకరరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సాయం

రణస్థలం: మండలంలోని యర్రవరం పంచాయతీ పెదయామలపేట ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థానిక యువకుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ రూ.22 వేలు ఆర్థిక సహాయం చేశారు. శనివారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఈ మొత్తం అందజేశారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత బాధ్యతగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, సర్పంచ్ బోనెల అప్పయ్యమ్మ, ఎంపీటీసీ చిన్న చంద్రశేఖర్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిల్ల వర్షిణి రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ చిల్ల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


యువతకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే

క్రీడా పరికరాల వితరణ

ఎచ్చెర్ల క్యాంపస్: అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఈ నెల 23 నుంచి 24 వరకు జరగనున్న అండర్-17 రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.గాయత్రి, ఎస్.వినూత్న, ఎస్.కావ్య, ఎన్.ప్రవీణ్ ఎంపికయ్యారు. వీరిని ప్రోత్సహిస్తూ శనివారం అరిణాంఅక్కివలసలోని నాగార్జునా అగ్రికెం పరిశ్రమ ప్రతినిధులు క్రీడా పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు శేషగిరి, వర్మ, శంకరరావు, హెచ్‌ఎం శ్రీరాములు పాల్గొన్నారు.


పరికరాలు అందజేస్తున్న ప్రతినిధులు

పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని ఎచ్చెర్ల తహశీల్దార్ టి.సత్యనారాయణ ఆదేశించారు. కుశాలపురం జగనన్న కాలనీ లేఔట్‌ను శనివారం పరిశీలించారు. 88 మందికి స్థలాలు అందజేయగా ఇప్పటివరకు 70 మంది నిర్మాణాలు ప్రారంభించారు. మిగిలిన వారూ నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గృహ నిర్మాణ సామగ్రి, సకాలంలో బిల్లులు అందజేస్తున్నట్లు చెప్పారు. సచివాలయ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఉరిటి రాజేంద్రప్రసాద్, రెవెన్యూ, హౌసింగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణాలు వేగవంతం చేయాలి

లావేరు: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ కె.సురేష్ కుమార్ ఆదేశించారు. హౌసింగ్ డే సందర్భంగా లావేరు మండలం గుమడాంలోని జగనన్న కాలనీలో పర్యటించి ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పనుల స్థితిగతులపై గుమడాం సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవిని వివరాలు అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుగాసి ధర్మారావు, పీఆర్ మండల ఏఈ లింగాల అప్పన్న, హౌసింగ్ మండల ఏఈ కె.అప్పలనాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టరు ఎం.కన్నంనాయుడు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏపీఎం ఎం.మాధవీలత, సీసీ గురుబాల, నాయకులు నాగం కనకరాజు, జగ్గురోతు తవిటినాయుడు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అందరికీ ఇళ్లు..

గార: అందరికీ ఇళ్లు ఉండాలన్నదే సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆశయమని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శనివారం అంపోలు పంచాయతీలోని రామకృష్ణాపురం, లింగాలవలసల్లో హౌసింగ్ డే నిర్వహించారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఆర్.వి.వి.ప్రసాదరావు, సర్పంచ్ గొండు జయరామ్, ఎంపీటీసీ ముద్దాడ గోవిందరావు, ఎంపీడీఓ శిమ్మ రామ్మోహనరావు, హౌసింగ్ ఏఈఈ పంచిరెడ్డి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.


లావేరు: గుమడాంలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సురేష్‌కుమార్


గార: మాట్లాడుతున్న ఎంపీపీ గొండు రఘురామ్


కుశాలపురం లేఔట్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న తహశీల్దార్ సత్యనారాయణ